LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# భారతదేశంలో 40% కార్నియాలను పంపిణీచేసిన ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ

*కార్నియా పంపిణీలో 50వేల సంఖ్యను అధిగమించిన ఎల్విపిఇఐ హైదరాబాద్ నేత్రనిధి*

**హైదరాబాద్: 9 మార్చి 2021:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఆసియా మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే అతి పెద్దదిగా, నేత్రనిధిలో అంతర్జాతీయ అత్యున్నత శ్రేణి కేంద్రంగా గుర్తించబడినది. గత సంవత్సరంలో చూపు పునరుద్ధరించగల కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలకు భారతదేశంలో పంపిణీ చేయబడిన కార్నియాలలో 40% ఎల్విపిఇఐ నేత్రనిధుల వ్యవస్థచే అందించబడ్డాయి. 1989లో స్థాపించినప్పటినుంచి, ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ ఎన్నో మైలురాళ్ళను సాధించింది. **61,063** కార్నియాను పంపిణీ చేసింది. అందులో **50,000 (82%) ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆర్ఐఈబి)** చే పంపిణీ చేయబడ్డాయి. సంస్థ భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడ ప్రాంగణాలలో కూడా నేత్రనిధి సౌకర్యాలు ఉన్నాయి.

"కార్నియా సంబంధిత అంధత్వాన్ని పరిష్కరించడంలో నాణ్యమైన కార్నియల్ టిష్యూ లభ్యత అవరోధంగా ఉండకుండా చూడటం మా లక్ష్యం. 1.1 మిలియన్ల భారతీయులు కార్నియా సంబంధిత అంధత్వంతో బాధపడుతున్నారు. మరణం తరువాత దానం చేసిన ఆరోగ్యవంతమైన కార్నియాలను ఉపయోగిస్తూ చేసే కార్నియా మార్పిడి మాత్రమే కార్నియా సంబంధిత అంధత్వానికి తెలిసిన చికిత్స. నాణ్యమైన దాత టిష్యూలు అందుబాటులో ఉండటాన్ని నిర్ధారించడంలో ఎల్విపిఇఐ అసాధారణంగా సహకరిస్తున్నది. మా కార్యక్రమాల పరిధిని మేము మా వ్యవస్థ దాటి విస్తరించాము. భారతదేశంలో నేత్రనిధుల ఆవశ్యకత అత్యంత అధికంగా ఉన్న ఇతర రాష్ట్రాలలో వాటిని నెలకొల్పడానికి హాన్స్ ఫౌండేషన్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాము. వీటిలో రెండు నేత్రనిధులను రిషికేష్ మరియు గౌహాతిలో నెలకొల్పారు. స్థాపించిన రెండు సంవత్సరాలలోనే, రిషికేష్ నేత్రనిధి మార్పిడికై 194 కార్నియాలను పంపిణీ చేయగలిగింది," అన్నారు డా ప్రశాంత్ గార్గ్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో నేత్రనిధి సేవల అధిపతి.

డా ప్రశాంత్ గార్గ్ ప్రపంచ ఆరోగ్య సంస్థలో అవయవ మరియు టిష్యూ మార్పిడులకు నియమాలు, ప్రమాణాలు మరియు విధానాలను ఏర్పరచడంపై కేంద్రీకరించే గ్లోబల్ యాక్షన్ ఫ్రేంవర్క్ ఫర్ ట్రాన్స్ప్లాంటేషన్ బృందానికి సాంకేతిక సలహాదారుకూడా. ప్రస్తుత మహమ్మారి సమయంలో భారతదేశంలోని నేత్రనిధి వ్యవస్థకు ఉత్తమ పద్ధతులు మరియు నిబంధనలను రూపొందించడంలో ఇతర సంస్థల భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది.

పాక్షిక మందం (లామెల్లర్) శస్త్రచికిత్సలకు ప్రీ-కట్ వంటి ఆధునిక కార్నియా సంబంధిత శస్త్రచికిత్సలకొరకు కార్నియల్ టిష్యూలను ప్రాసెస్ చేయడానికి 2016లో ఒక మొట్టమొదటిరకమైన, అత్యంత ఆధునిక సాంకేతిక మాడ్యులర్ క్లీన్ రూమ్ సదుపాయాన్ని (ఐఎస్ఓ క్లాస్ 5) ఆర్ఐఈబి స్థాపించింది. ఇది సర్జన్ సమయం మరియు శ్రమను, ఖర్చును తగ్గిస్తుంది, త్వరితంగా స్వస్థత పొందటం మరియు వేగంగా చూపు పునరుద్ధరణతో శస్త్రచికిత్సకై కోతను చిన్నదిగా చేస్తుంది. ఇప్పటివరకూ ఆర్ఐఈబి 6600 ప్రీ-కట్ కార్నియాలను ఎల్విపిఇఐ వ్యవస్థలోని మరియు వెలుపలి సర్జన్లకు అందజేసింది. ఇటువంటి సౌకర్యాలు ఎల్విపిఇఐలోని ఇతర తృతీయ శ్రేణి ప్రాంగణాలలో కూడా అందుబాటులో ఉన్నాయి.

గత అనేక సంవత్సరాలలో ప్రతి సంవత్సరం ఎల్విపిఇఐ నిలకడగా 2000+ కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలను చేస్తున్నది. ఇప్పటివరకూ సంస్థలో (వ్యవస్థ అంతటా) 38,655కు పైగా కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేయబడ్డాయి. ప్రపంచంలో ఒకే సంస్థలో ఎక్కడైనా ఇది అత్యధికం కావచ్చు. కార్నియా సేకరణ సంఖ్య 107,751 (డిసెంబర్ 2020వరకూ; శస్త్రచికిత్సకు అనుకూలంకావని గుర్తించిన కార్నియాలను పరిశోధనలకు మరియు ఆప్థల్మాలజీ ఫెల్లోలు/రెసిడెంట్ల శిక్షణకు ఉపయోగిస్తారు).

“ఇటువంటి దృఢమైన నేత్రనిధి సౌకర్యాన్ని స్థాపించడంలో మాకు సహాయపడిన మా కార్నియా దాతల కుటుంబాలకు, భాగస్వామ్య ఆసుపత్రులకు మరియు నేత్రదాన కేంద్రాలకు, మా సహకారులు మరియు ఆర్థిక మద్దతుదార్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియపరుస్తున్నాము. ఎల్విపిఇఐ ఇటీవల గెలుచుకున్న ప్రతిష్ఠాత్మక ‘గ్రీన్బెర్గ్ ప్రైజ్-ఎండ్ బ్లైండ్నెస్ 2020’ పురస్కారం అంధత్వ నిర్మూలనలో మా ప్రపంచ మద్దతును ప్రధానంగా ప్రకటిస్తున్నది. రాబోయే భవిష్యత్తులో, ఇతర రాష్ట్రాలలో నేత్రనిధులను స్థాపించడం, కార్నియా సమస్యలకు నిర్దిష్ట కణ ఆధారిత చికిత్సలో పరిశోధనకు తోడ్పాటు, మరియు నేత్రనిధి రంగంలో అత్యుత్తమ ఆచరణలను సమర్థించడం దిశలో మా కృషిని కొనసాగిస్తాము,” అని ముగించారు డా గార్గ్.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం

మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 20 ద్వితీయశ్రేణి కేంద్రాలు; 4 పట్టణ నగర మరియు 200 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

కన్సల్టెంట్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫోన్: +91 040 68102371; మొబైల్: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org

వెబ్-సైట్: www.lvpei.org